W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

10-2-2026




## ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ పాటిల్**



04

ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు అమయ్ కుమార్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి తదితర అధికారుల సమక్షంలో ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించినట్లు కలెక్టర్ వెల్లడించారు.



06

## ప్రచారం క్లోజ్

- మూగబోయిన మైకులు
- డివిజన్లో సైలెన్స్ వాతావరణం
- ప్రచారం జరిగిన తీరుపై అభ్యర్థుల చర్చ
- గెలుపే లక్ష్యంగా మొదలైన ప్రయత్నాలు

మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా బరిలో ఉన్న ప్రధాన పార్టీలు అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులు తమ గెలుపు కోసం గత వారం రోజులుగా వాహనాలకు మైకులు కట్టుకొని ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం సోమ వారం సాయంత్రంతో ముగిసింది. దీంతో మైకులు మూగపో యాయి. డివిజన్లో సందడి పోయి సైలెన్స్ వాతావరణం ఏర్పడింది.



## ఎవరైనా కారుకూతలు కూస్తే

# బొక్కలోకి పంపిస్తా

08


**11వ తేదీ తర్వాత మీ సంగతి తేలుస్తా**

చందాలు.. దందాలు చేస్తే.. కింద పడుద్ది జాగ్రత్త!

ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార ముగింపు సభలో మంత్రి పొంగులేటి 'స్ట్రాంగ్ వార్నింగ్'

'రాజకీయాల ముసుగులో అరాచకాలు చేస్తామన్నా... ఫోన్లలో బెదిరింపులకు దిగినా సహించేది లేదు. 11వ తేదీ ఎన్నికలు ముగియనివ్వండి.. హద్దులు దాటిన ప్రతి ఒక్కరి లెక్క తేలుస్తా. చందాలు, దందాలు చేస్తే కింద పడుద్ది జాగ్రత్త! తింగరి వేషాలు వేస్తే ఊరుకోం.. చట్టప్రకారం మీ అందరినీ బొక్కలో వేయించడం ఖాయం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యర్థులను హెచ్చరించారు.ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద సోమవారం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు.

ఖమ్మం, మహా





## సత్తా చాటిన మణుగూరు విద్యార్థినులు

మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా బరిలో ఉన్న ప్రధాన పార్టీలు అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులు తమ గెలుపు కోసం గత వారం రోజులుగా వాహనాలకు మైకులు కట్టుకొని ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం సోమవారం సాయంత్రంతో ముగిసింది. దీంతో మైకులు మూగపోయాయి. డివిజన్లో సందడిపోయి సైలెన్స్ వాతావరణం ఏర్పడింది.

02




## లేబర్ కోడ్‌ల రద్దుకు దేశవ్యాప్త సమ్మె

**మణుగూరు, మహా:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఈ నెల 12న నిర్వహించనున్న సమ్మెలో సింగరేణి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ కోడిపల్లి శ్రీలత పిలుపునిచ్చారు.మణుగూరులో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కార్మికుల హక్కులను హరించేలా మోడీ ప్రభుత్వం నిరంకుశంగా లేబర్ కోడ్‌లను అమలు చేయాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ కోడ్‌లు అమలులోకి వస్తే ఉద్యోగ భద్రత, వేతనాలు, పని గంటలు, సంక్షేమ పథకాలకు తీవ్ర భంగం కలుగుతుందని పేర్కొన్నారు. కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ నుంచి కాపాడుకోవాలంటే, బొగ్గు బావులను రక్షించుకోవాలంటే కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కేంద్ర, రాష్ట్ర ఉద్యోగ సంఘాలు, రైతు సంఘాలు ఐక్యంగా ఈ సమ్మెకు మద్దతు ప్రకటించాయని తెలిపారు. సింగరేణి కార్మిక సోదరి, సోదరులంతా ఈ సమ్మెలో భాగస్వాములై ఉద్యమాన్ని విజయవంతం చేయాలని యూనియన్ తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్, కేంద్ర నాయకులు రకీబ్, సంజీవ్, సయ్యద్ షబ్బీర్, థామస్, ఇఫ్టు కేంద్ర నాయకులు నాజర్ పాషా, మంగీలాల్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## విద్యార్థుల కు అల్పాహార విందు

**దమ్మపేట ,మహా:** పదవతరగతి విద్యార్థుల కు పబ్లిక్ పరిక్షలు సమీపిస్తున్న క్రమంలో సాయంత్రం సమయంలో అధనపు తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల కు అల్పాహారం గా స్నాక్స్ ,పిండి పదార్థాలు రోజుకో విదంగా అందించేందుకు పట్వారిగూడెం



ఉన్నత పాఠశాలలో మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు సోమవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదిలో కష్టపడి చదివితేనే భవిష్యత్ లో ఉన్నత విద్యాప్రమాణాలను అందిపుచ్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల కు అల్పాహారాన్ని అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ,గ్రామస్థులు కూడా సహాయ సహకారాలు అందిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కూరం వెంకటేశ్వరరావు ,ఉపసర్పంచ్ బొల్లికొండ నాగేశ్వరరావు ,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మెన్ కోటేశ్వరి ,మాజీ ఎయంసి చైర్మన్ , రాయల నాగేశ్వరరావు ,ఆర్ .వెంకటేశ్వర్లు ,గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## పర్ణశాలలో తంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుక

**మహా దుమ్ముగూడెం:** తెలంగాణ రాష్ట్ర నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయ ఇన్చార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను పర్ణశాల గ్రామంలో మాజీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు.ముందుగా మాజీ సర్పంచ్ వరలక్ష్మి పర్ణశాల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో దయాకర్ రెడ్డి ప్రజలకు మరింత మంచి సేవలు అందిస్తూ, ఆయన



ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి ఆలయ ప్రాంగణంలో ఉన్నటువంటి భక్తులకు, వృద్ధులకు సీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీధర్ వార్డు మెంబర్ భద్రయ్య నాయకులు కృష్ణ బాబు సంధ్య లలిత వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# సత్తా చాటిన మణుగూరు విద్యార్థినులు




**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయిలో నిర్వహించిన సిఎం కప్ యోగ పోటీల్లో మణుగూరు టీజీటిడబ్ల్యూయూఆర్ జూనియర్ కళాశాల విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారు. వివిధ విభాగాల్లో గోల్డ్, సిల్వర్ మెడల్స్ కైవసం చేసుకొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.తొమ్మిదో తరగతి అండర్ 19 ట్రెడిషనల్ విభాగంలో ఏ వైష్ణవి గోల్డ్ మెడల్ సాధించగా, అదే తరగతికి చెందిన బి నాగశ్రీ అండర్ 19 ఆర్టిస్టిక్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించింది. అలాగే తొమ్మిదో తరగతి విద్యార్థిని ఎస్ సాక్షర అండర్ 19 రితేమిక్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి జిల్లా స్థాయిలో కళాశాల ఖ్యాతిని పెంచింది.ఏడో తరగతి అండర్ 14 ట్రెడిషనల్ విభాగంలో పి. కావేరి గోల్డ్ మెడల్ సాధించగా, జి రవళి అండర్ 14 రితేమిక్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించింది. ఈ విజయాలతో వీరందరూ హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అదేవిధంగా ఏడో తరగతి విద్యార్థిని జి రాధికా అండర్ 14 రితేమిక్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించింది. ఈ విషయాన్ని శారీరక విద్య ఉపాధ్యాయురాలు వైనాల కావ్య సోమవారం వెల్లడించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాణి మేడంతో పాటు ఉపాధ్యాయుల బృందం విజేతలను అభినందించి, రాష్ట్ర స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు.



**సీఎం కప్ కరాటే పోటీల్లో..**

కొత్తగూడెం జిల్లా స్థాయిలో ఇటీవల నిర్వహించిన సీఎం కప్ కరాటే పోటీల్లో మణుగూరుకు చెందిన క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచారు. సీనియర్ ఉమెన్ 61 కేజీల విభాగంలో కాశిమళ్ళి పద్మ బంగారు పతకం సాధించారు. అదే విధంగా జూనియర్ బాలికల 53 కేజీల విభాగంలో గుగులోత్ రిషిక బంగారు పతకాన్ని కైవసం చేసుకోగా, సబ్--జూనియర్ 53 కేజీల విభాగంలో నామ జ్ఞానేష్ వెండి పతకం సాధించారు. ఈ విజయాలతో వీరు ఫిబ్రవరి 19 నుంచి 23 వరకు హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి సీఎం కప్ కరాటే పోటీలకు ఎంపికయ్యారని మణుగూరుకు చెందిన మహిళ సీనియర్ కరాటే మాస్టర్ కాశిమళ్ళి పద్మ (బ్లాక్‌బెల్ట్ 4వ డాన్) సోమవారం తెలిపారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులను కరాటే సంఘం ప్రతినిధులు, క్రీడాభిమానులు అభినందిస్తూ, రాష్ట్రస్థాయి పోటీల్లోనూ మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం

## కాంగ్రెస్ పార్టీ నాయకులు గురజాల గోపి..

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరులో సోమవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మణుగూరు మండలంలోని నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గురజాల గోపి ఆధ్వర్యంలో ప్రగతి హాస్పిటల్‌లో రెండవ వారం ఉచిత వైద్య సేవలు ప్రారంభించారు. ఈ శిబిరానికి మణుగూరు పరిసర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా గురజాల గోపి మాట్లాడుతూ.. మణుగూరులోని నిరుపేద ప్రజలు ఈ ఉచిత మెగా వైద్య సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నాణ్యమైన వైద్యం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు సీనియర్ నాయకులు ఎండీ షబానా, కోరి శ్యామల, రెడ్డిబోయిన రేణుక, కన్నాపురం వసంత, దేరంగుల సుజాత, కన్నాపురం శైలజ,



కుమారి తమ వంతు సేవలు అందించారు. అలాగే పార్టీ సీనియర్ నాయకులు ఎండి షరీఫ్, పింగళి మాధవరెడ్డి, యువజన నాయకులు గురజాల సందీప్, గురజాల సాయి, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం మరికొన్ని రోజులు కొనసాగనున్నట్లు ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు.



## ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరులో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 2వ వారం ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సోమవారం కాంగ్రెస్ నాయకులు గురజాల గోపి శిబిరాన్ని సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు మండలంలోని నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో నాణ్యమైన ఉచిత వైద్యాన్ని ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావాలన్న ఆలోచనతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ఆదేశాల మేరకు, సేవే మార్గంగా ప్రగతి హాస్పిటల్‌లో రెండవ వారం ఉచిత వైద్య సేవలు ప్రారంభించామన్నారు. ఈ శిబిరానికి మణుగూరు పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారన్నారు. మణుగూరు ప్రాంతంలోని నిరుపేద ప్రజలు ఈ ఉచిత మెగా వైద్య సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండీ షబానా, కోరి శ్యామల, రెడ్డిబోయిన రేణుక, కన్నాపురం వసంత, దేరంగుల సుజాత, కన్నాపురం శైలజ, కుమారి తమ వంతు సేవలు అందించారు. పార్టీ సీనియర్ నాయకులు ఎండి షరీఫ్, పింగళి మాధవరెడ్డి, యువజన నాయకులు గురజాల సందీప్, గురజాల సాయి, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణకుమారి సేవలు చిరస్మరణీయం

**మణుగూరు, మహా:** అమరజీవి కుంజా కృష్ణకుమారి నిస్వార్థ ప్రజాసేవకురాలిగా, మహిళల హక్కుల కోసం, గిరిజనుల పోడు భూముల పట్టాల సాధనకై అలుపెరగని పోరాటాలు నిర్వహించి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య అన్నారు. సోమవారం మణుగూరులో అమరజీవి కుంజా కృష్ణకుమారి ద్వితీయ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వ పాలనలో మహిళలపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా సంఘం జిల్లా నాయకురాలిగా కుంజా కృష్ణకుమారి మహిళా సమస్యలపై నిరంతర పోరాటాలు చేశారని, సాగునీరు, తాగునీరు వంటి గ్రామ సమస్యల పరిష్కారంలో నిస్వార్థ ప్రజా ప్రతినిధిగా అహర్నిశలు శ్రమించారని కొనియాడారు. పోడు భూముల పట్టాల సాధనకై సమరశీల ఉద్యమాలు నిర్వహించి గిరిజన హక్కుల కోసం పోరాడిన వీర మహిళగా ఆమె నిలిచిపోయారని అన్నారు. మతోన్మాద బీజేపీ ప్రభుత్వం గిరిజనుల హక్కులను కాలరాస్తూ, మత భావాలను చొప్పించి గిరిజన సంస్కృతిని విధ్వంసం చేస్తున్నదని విమర్శించారు. బీజేపీని బొందపెట్టడమే కుంజా కృష్ణకుమారికి నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. అనంతరం సీనియర్ సీపీఎం నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కుంజా కృష్ణకుమారి వీర వనితల పోరాట వారసురాలిగా చరిత్రలో నిలిచారని అన్నారు. సమ్మక్క- సారాలమ్మ పోరాట వారసత్వాన్ని, వీర తెలంగాణ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం చూపిన ధైర్యాన్ని తనలో ఇముడ్చుకున్న నాయకురాలిగా ఆమెను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, సీనియర్ నాయకులు కొడిశాల రాములు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బొల్లం రాజు, నాయకులు ఆర్. శ్రీను, గుండి భీమయ్య, కుంజ రాజు భారీ సంఖ్యలో ప్రజలు హాజరై అమరజీవికి ఘన నివాళులు అర్పించారు

# జీరో పెండింగ్ క్లెయిమ్స్ లక్ష్యంగా పనిచేయాలి

**మణుగూరు, మహా:** జీరో పెండింగ్ క్లెయిమ్స్ లక్ష్యంగా తీసుకుని పర్సనల్ విభాగం మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని డీజీఎం పర్సనల్ ఎస్ రమేష్ సూచించారు. సోమవారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్లకు సంబంధించిన సంక్షేమ అధికారులు, పిఓఎలు, ఆయా విభాగాల మినిస్ట్రియల్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2023, 2024, 2025 సంవత్సరాల్లో గైర్హాజరైన కార్మికులకు సంబంధించి జారీ చేసిన చార్జిషీట్ ఎంక్వైరీల పురోగతిని సమీక్షించారు. ఇతర కారణాల వల్ల చార్జిషీట్ పొందిన ఉద్యోగుల ఎంక్వైరీలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంక్వైరీ అధికారులను ఆదేశించారు. సంక్షేమ విభాగం విధులు అత్యంత బాధ్యతాయుతమైనవని పేర్కొన్న ఆయన, 31 జనవరి 2026 లోపు పీకేఓసి, కేపీయూజి, ఎంఎన్‌జీఓసిగిపి, కేసిహెచ్ పీ, ఏరియా వర్క్‌షాప్, ఏరియా హాస్పిటల్ తదితర విభాగాలకు సంబంధించిన కారుణ్య నియామకాలు, మాజీ ఉద్యోగుల కుటుంబ సభ్యుల క్లెయిమ్స్‌పై పూర్తి అవగాహన కల్పించి సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ప్రతి నెల 5వ తేదీ లోపు గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, అందుబాటులో ఉన్న ఆర్‌టీఐ సమాచారాన్ని సకాలంలో పీఐఓలకు చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 2025లో గైర్హాజరైన ఉద్యోగులు, అలాగే 30 డిసెంబర్ 2025 వరకు 100లోపు మస్టర్లు చేసిన ఉద్యోగులకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించాలని




తెలిపారు. కోర్టు కేసుల పురోగతి వివరాలను వెబ్‌సైట్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. సింగరేణి ఉద్యోగులు ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంకుల్లో, కాంట్రాక్ట్ ఉద్యోగులు హెచ్‌డీఎఫ్‌సి, పంజాబ్ నేషనల్ బ్యాంకుల్లో కార్పొరేట్ సాలరీ అకౌంట్లు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. డెత్, మెడికల్ ఇన్‌వాలిడేషన్ ద్వారా ఉద్యోగం పొందిన ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల వివరాలను సాప్ లో 9090 కోడ్ ద్వారా ఎంట్రీ చేయాలని, పదవీ విరమణ బెనిఫిట్స్, సీఎంపీఎఫ్, పెన్షన్, గ్రాట్యుటీ, హెచ్ బిఏ ఎల్ఐఆర్ఎస్, సీపీఆర్ఎంఎస్ క్లెయిమ్స్‌కు అవసరమైన పత్రాలను సేకరించి సకాలంలో క్లియర్ చేయాలని తెలిపారు. క్వార్టర్స్ నియామకం, పీనల్ రెంట్, హెచ్‌ఆర్‌ఏ, క్వార్టర్స్ వ్యవస్థను పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలని, అర్హత గల పెన్షన్ హోల్డర్లకు రివైజ్డ్ పీపీఓ జారీకి అవసరమైన పత్రాల సేకరణ వేగవంతం చేయాలని సూచించారు. క్యాడర్ స్కీమ్ ప్రమోషన్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీఎంపీఎఫ్ పోర్టల్, ఎంప్లాయీ పర్సనల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ పోర్టల్ వినియోగంపై ఉద్యోగుల్లో అవగాహన పెంచాలని, మాజీ ఉద్యోగులు సీపీఆర్ఎంఎస్, పెన్షన్ రిన్యూవల్‌ను మీసేవ కేంద్రాల ద్వారా చేయించుకోవాలని తెలిపారు. పర్సనల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు మరింత నిబద్ధతతో, పారదర్శకంగా సేవలు అందించాలని అయిన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పర్సనల్ మేనేజర్ ఎల్ తిరుపతి, సీనియర్ పీఓలు సింగు శ్రీనివాస్, వి రామేశ్వర రావు, డి నరేశ్, సంక్షేమ అధికారులు వంశీ కృష్ణ, చంద్రకిరణ్, సాయి మౌనిక, డిప్యూటీ సూపరింటెండెంట్ పీకేఓసి పీఏ మధు, ఓసి-4 పీఏ ఎండీ షాబుద్దీన్, సీనియర్ అసిస్టెంట్ సుభాని, అన్ని విభాగాల మినిస్ట్రియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# హస్తంపై ఓటు వేస్తే.. అభివృద్ధికి వేసినట్టే

- 49, 10వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న భార్యాభర్తలు కనుకుంట్ల కుమారస్వామి వెంకటరమణ
- అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ కార్యకర్తలు భారీ ప్రదర్శన
- ప్రదర్శనలో స్వచ్ఛందంగా పాల్గొన్న అభిమానులు
- ప్రదర్శనతో హోరెత్తిన డివిజన్ల గల్లీలు





భద్రాద్రి బ్యూరో: కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం అంటే.. అభివృద్ధికి ఓటు వేయడమేనని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ బలపరుస్తున్న 49వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కనుకుంట్ల కుమారస్వామి అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుమారస్వామి విజయాన్ని కాంక్షిస్తూ ఆ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు భారీ ప్రదర్శన నిర్వహించారు. హస్తం గుర్తుపై ఓటు వేసి కుమారస్వామిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని హోరెత్తించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుమారస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇల్లు, ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం, అర్హులైన వారికి రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దేనని అన్నారు. అంతేకాకుండా సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేసిన నిధులతో స్థానికంగా ప్రతి ఏరియాలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రధానంగా విద్యా వైద్యంపై ఫోకస్ పెట్టారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసి కుప్ప పెట్టిందని విమర్శించారు. కెసిఆర్ చేసిన అప్పులను రేవంత్ రెడ్డి సర్కార్ దశలవారీగా తీరుస్తూ తెలంగాణ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు.

**గెలిపించండి.. మీ సమస్యలు పరిష్కరిస్తా..**

అప్పుడు.. ఇప్పుడు.. ఎప్పుడూ ప్రజల కోసమే మా కుటుంబమని ఈనెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 10వ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కనుకుంట్ల వెంకటరమణ అన్నారు. ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపించాలని తద్వారా మీ సమస్యలను పరిష్కరిస్తూ మీ సేవలో ఐదేండ్ల వరకు కొనసాగుతానని అన్నారు. సోమవారం కాంగ్రెస్ మహిళా అభ్యర్థి కనుకుంట్ల వెంకటరమణ పదవ డివిజన్లోని విస్తృత ప్రచారం భారీ ప్రదర్శన నిర్వహించారు. గల్లి గల్లి తిరుగుతూ ప్రతి ఒక్కరి సమస్యను వింటూ.. ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తాను అధికార పార్టీ నుంచి పోటీ చేస్తున్నానని సమస్య పరిష్కారం కాకపోవడం అనేది ఉండదని ప్రజలకు వివరించారు. ప్రజలకు ఎలా సేవ చేయాలో మొదటి నుంచి తమ కుటుంబానికి తెలుసని ఓటర్లకు వివరించారు. తమ కుటుంబం రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం కాబట్టి భార్యాభర్తలమైన మేము మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో నిలబడడం జరిగిందని తమను ఆదరించి



ఓట్లు వేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి, ఎరుకల రామారావు, గుంపుల మహేష్, ఎండి.అక్బర్, పుల్లూరి వెంకట్, షేర్, మున్నా, బాల ప్రసాద్, హాతీయ, అనూష భారతి, లత, 49,10 డివిజన్లు నుండి సుమారు 1500 మంది కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.




## ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జితేష్ పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మహా: ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు అమయ్ కుమార్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి తదితర అధికారుల సమక్షంలో ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించినట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో నిర్వహించనున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక ప్రిసైడింగ్ అధికారి ముగ్గురు ఓపిఓలు చొప్పున ఎన్నికల సిబ్బందిని అదనంగా 20 శాతం రిజర్వు సిబ్బందిని రాండమైజేషన్ విధానం ద్వారా కేటాయించినట్లు తెలిపారు. అశ్వారావుపేట మున్సిపల్ పరిధిలో మొత్తం 42 మంది ప్రిసైడింగ్ అధికారులు, 126 మంది ఓపిఓలను కేటాయించినట్లు తెలిపారు. ఇల్లందు మున్సిపల్ పరిధిలో మొత్తం 62 మంది ప్రిసైడింగ్ అధికారులు, 187 మంది ఓపిఓలను కేటాయించినట్లు వివరించారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 241 మంది ప్రిసైడింగ్ అధికారులు, 723 మంది ఓపిఓలను కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. మొత్తంగా జిల్లాలోని 288 పోలింగ్ కేంద్రాలకు గాను 345 మంది ప్రిసైడింగ్ అధికారులు, 864 మంది ఓపిఓలు కలిపి మొత్తం 1036 మంది ఎన్నికల అధికారులను కేటాయించినట్లు తెలిపారు. ఎన్నికలను సజావుగా ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో సమన్వయంతో విధులు నిర్వర్తిస్తూ పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.

## సీతారామా ప్రాజెక్ట్ మట్టి అక్రమ రవాణాపై ఆరోపణలు

బూర్గంపహాడ్ మహా: బూర్గంపహాడ్ మండల పరిధిలోని లిసీతారాం ప్రాజెక్ట్ మట్టి అక్రమంగా తరలిస్తున్నారనే ఆరోపణలులి స్థానికంగా తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. అధికార పార్టీ అండదండలున్నాయంటూ, "నాకేంటి... అంతా నా ఇష్టం" అన్నట్లుగా లి మట్టి మాఫియా లి ఇష్టం వచ్చినట్లు ఉదయం--రాత్రి తేడా లేకుండా మట్టిని తరలిస్తున్నారాని లిమండల ప్రజలు ఆరోపిస్తున్నారులి. ప్రాజెక్ట్ పరిధిలోని మట్టిని అనుమతులు లేకుండా తరలించడం వల్ల లిప్రభుత్వానికి భారీ ఆదాయ నష్టం జరుగుతోందని, అలాగే ప్రాజెక్ట్ భద్రతకూ ప్రమాదం కలుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లి"నా స్వామి నాకు ఉన్నాడు" అంటూ బెదిరింపుల ధోరణి ప్రదర్శిస్తున్నాడనే ఆరోపణలూ వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై ఇప్పటికైనా లిఉన్నతాధికారులు స్పందించి, అక్రమ సీతారాం ప్రాజెక్ట్ మట్టి రవాణాపై లిలికఠిన చర్యలు తీసుకోవాలనిలి బూర్గంపహాడ్ మండల ప్రజలు కోరుతున్నారు. సీతారాం ప్రాజెక్ట్ మట్టిపై జరుగుతున్న అక్రమాలను అరికట్టి, ప్రభుత్వ ఆస్తిని కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు

## ఆల్ ఇండియా సమ్మెను జయప్రదం చేయాలి

మణుగూరు, మహా: పబ్లిక్ రంగ సంస్థలను కాపాడాలంటే ఈనెల 12వ తేదీన జరగనున్న ఆల్ ఇండియా సమ్మెను విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం కొండాపురం కేసిహెచ్.పీలో జేఏసీ నాయకులు పి వీరభద్రం అధ్యక్షతన ఫిట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకువచ్చిన నిర్ణయం కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగించేదిగా ఉందన్నారు. ఈ కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా ఆల్ ఇండియా సమ్మెను విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పబ్లిక్ రంగ సంస్థలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలను తిప్పికొట్టాలంటే కార్మికులంతా ఐక్యంగా సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమ్మె ద్వారా కార్మిక హక్కుల పరిరక్షణకు గట్టి సందేశం ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ నాయకులు వెలగపల్లి జాన్, మధుసూదన్ రెడ్డి, టీయూసీ నాయకులు వెంకటేశ్వరరావు,



ఏఐటీయూసీ నాయకులు శ్రీను, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు



# ఇంటర్నల్ మార్కులు సక్రమేనా

**నేలకొండపల్లి, మహా:** పదో తరగతి విద్యార్థులకు ఇచ్చిన ఇంటర్నల్ మార్కుల నిర్ధారణ కు ప్రత్యేక బృందాలు పరిశీలన చేపట్టారు. సోమవారం మండలం లోని రెండు బృందాలు గా తనిఖీలు చేపట్టారు. రాజేశ్వరపురం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు, మరో బృందం వెంకటయ్య ల ఆధ్వర్యంలో పరిశీలన చేపట్టారు. ఇంటర్నల్ మార్కులు 20 విద్యార్థులకు ఆయా పాఠశాలలు ఉపాధ్యాయులు మార్కులు ఎలా వేశారని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. విద్యార్థుల రైటింగ్, రికార్డుల నిర్వహణ. స్లిప్ టెస్టులో విద్యార్థులకు వచ్చిన మార్కులు ఇతరత్రా అంశాలను పరిగణలోకి తీసుకుని వేసిన -ఇంటర్నల్ మార్కులు కరెక్టె అనే విషయాలను ప్రత్యేక బృందాలు పరిశీలించారు. విద్యార్థులకు ఇంటర్నల్ మార్కులు వేసే సమయంలో ఉపాధ్యాయులు తీసుకున్న విధానం వాటి వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తొలి రోజు ప్రతీ బృందం నాలుగు ఉన్నత పాఠశాలలో పరిశీలించారు. మండల విద్యాశాఖా ధికారి బీ,చలపతిరావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... మండలం లో రెండు బృందాలు పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలో మూడు రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు. పరిశీలన అనంతరం ఇంటర్నల్ మార్కులను ఆన్లైన్ చేస్తున్నట్లు తెలిపారు.

# 48 గంటల నిశ్శబ్దం



లి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జితేష్ పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌ను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం 5 గంటలతో పూర్తిగా ముగిసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్‌కు ముందు 48 గంటల నిశ్శబ్ద వ్యవధి(సైలెన్స్ పీరియడ్) అమలులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ మున్సిపాలిటీల చట్టం, 2019లోని సెక్షన్ 209 ప్రకారం, నిశ్శబ్ద వ్యవధి సమయంలో ఎవరూ కూడా ఎన్నికలతో సంబంధం ఉన్న ఎలాంటి బహిరంగ సభలు సమావేశాలు ర్యాలీలు ఊరేగింపులు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ప్రజలను ఉద్దేశించి ఎన్నికల ప్రచార ప్రసంగాలు చేయడం సినిమా టెలివిజన్ ఇతర ఎలక్ట్రానిక్ మాధ్యమాలు మొబైల్ ఫోన్లు సోషల్ మీడియా ద్వారా ఎన్నికల ప్రచారం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. అలాగే రాజకీయపరమైన ఎస్ఎంఎస్‌లు, బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపడం లేదా ఇతర వినోద కార్యక్రమాల ద్వారా ప్రజలను ఆకర్షిస్తూ ఎన్నికల ప్రచారం చేయడం చట్టవిరుద్ధమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. నిశ్శబ్ద వ్యవధి సమయంలో సోషల్ మీడియాలో ప్రసారం అయ్యే సందేశాలను నిశితంగా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. నిశ్శబ్ద వ్యవధి నిబంధనలను ఉల్లంఘించినట్లయితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం జారీ చేసిన సూచనలు, ఆదేశాలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా సజావుగా నిర్వహించేందుకు ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, ఎంసీసీ బృందాలు పోలీస్ అధికారులు పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని కళ్యాణ మండపాలు హోటళ్లు లాడ్జింగ్ కేంద్రాల్లో విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఒపీనియన్ పోల్స్, ఎగ్జిట్ పోల్స్ నిర్వహణ పూర్తిగా నిషేధమని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రజలు ఎన్నికల నిబంధనలను పాటిస్తూ పూర్తి స్థాయిలో సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జితేష్ పాటిల్ కోరారు.

## ఐటీసీ-పియస్‌పిడి యాజమాన్యాన్ని మర్యాదపూర్వకంగా కలిసిన బూర్గంపహాడ్ సర్పంచ్

**బూర్గంపహాడ్ మహా:** ఐటీసీ-పి.యస్.పిడి భద్రాచలంయూనిట్ ప్రతినిధులు ఉన్నతాధికారులైనలిహెచ్ ఆర్‌రిశ్రీ శ్యామ్ కిరణ్, చెంగల్ రావును సోమవారం నాడు స్థానిక కాంగ్రెస్ మరియు ఐ ఎన్ టి యు సి నేతల సమన్వయంతో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో గౌరవప్రధముగా సత్కరించి, గ్రామ అభివృద్ధిలో భాగంగా స్థానిక పంచాయతీలో నెలకొన్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకోనిపోగా, సానుకూలంగా స్పందించినందుకుగానూ ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసిన బూర్గంపహాడ్ గ్రామ పంచాయతీ లిసర్పంచ్ మందా నాగరాజు స్థానిక గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ శ్రీ గుండె వెంకన్న ఐ ఎన్ టి యు సి రాష్ట్ర విభాగ నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డి గారు, టీపీసీసీ జిల్లా లీగల్ సేల్ కోఆర్డినేటర్ భజన సతీష్ మాజీ సర్పంచ్ జక్కం బలరాం మరియు స్థానిక సీనియర్ పాత్రికేయులు ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.








## రామారావు పేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 'లైన్స్ క్లబ్' బాసట

**మహా దుమ్ముగూడెం:** మండల పరిధిలోని రామారావు పేట గ్రామం ఒడ్డు గుంపు మండల పరిషత్ ప్రాథమిక పాఠశా విద్యార్థులకు డాక్టర్స్ ఫ్యామిలీ లైన్స్ క్లబ్ సభ్యులు అండగా నిలిచారు. పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం రూ. 24,000 విలువైన బల్లలను (డెస్కులు) సోమవారం వితరణ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు లైన్స్ క్లబ్ తమ వంతు సాయం అందించింది.ఈ బల్లల ఏర్పాటుతో విద్యార్థులు కింద కూర్చోవాల్సిన అవసరం లేకుండా, సౌకర్యవంతంగా పాఠాలు వినే అవకాశం కలిగింది. మారుమూల గ్రామాల్లోని పాఠశాలలను గుర్తించి పిల్లల విద్యకు తోడ్పడుతున్న క్లబ్ సభ్యులను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం ద్వారా వారిలో చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ .డాక్టర్స్ ఫ్యామిలీ మెంబర్ లు కమలా రాజశేఖర్ వనజ మోహనరావు. భారతి నారాయణ్ రావు. పవన్.సిద్దారెడ్డి.నరసింహ చారి.పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, జె .జ్యోతి ..లైన్స్ క్లబ్ బాధ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.


## మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు





**భద్రాద్రి బ్యూరో, మహా:** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ పకడ్బందీగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. మునిసిపల్ ఎన్నికలపై సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఐడిఓసి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, సాధారణ ఎన్నికల పరిశీలకులు అమోయ్ కుమార్, జడ్పీ సీఈవో నాగలక్ష్మిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఇల్లందు మున్సిపాలిటీ అశ్వరావుపేట మున్సిపాలిటీలలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. ఎన్నికల పరిశీలకుల సమక్షంలో మూడవ ర్యాండమైజేషన్ పూర్తిచేసి పోలింగ్ బృందాలను ఫైనల్ చేసామని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను పకడ్బందీగా ఏర్పాటు చేశామని, అక్కడ పోలింగ్ సిబ్బందికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ కూడా పూర్తయినట్లు, కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ అందించామని, కౌంటింగ్ హాల్స్ నందు అవసరమైన ఏర్పాట్లు కల్పించామని కలెక్టర్ తెలిపారు. 100 శాతం పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విజయవంతంగా పూర్తి చేసామని పోలింగ్ ముగిసిన వెంటనే సిబ్బందికి అవసరమైన టిఏ, డిఏల చెల్లింపులు జరిపేలా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మూగబోయిన మైకులు



భద్రాద్రి బ్యూరో, మహా: మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా బరిలో ఉన్న ప్రధాన పార్టీలు అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులు తమ గెలుపు కోసం గత వారం రోజులుగా వాహనాలకు మైకులు కట్టుకొని ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం సోమవారం సాయంత్రంతో ముగిసింది. దీంతో మైకులు మూగపోయాయి. డివిజన్లో సందడిపోయి సైలెన్స్ వాతావరణం ఏర్పడింది. ఎన్నికల ప్రచారానికి చివరి రోజు కావడంతో కొత్తగూడెం పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హోరాహోరీ సాగిన ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ సమాచారం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ప్రభుత్వ విప్ పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు, స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుతో పాటు ఇతర పార్టీల ప్రముఖ నాయకులు వారి వారి అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం సాగించి ప్రసంగించారు. ఇదిలా ఉండగా ప్రచారం ముగియడంతో కొందరు అభ్యర్థులు ఓటర్లను ప్రలోభ పెట్టే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు సమాచారం. ఓటర్లను మచ్చిక చేసుకోవటానికి ఎన్నికల ముందు రోజు రాత్రి, తెల్లవారుజామున మద్యం, నగదు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు సమాచారం. ఇందుకోసం రహస్య ప్రదేశాల్లో డబ్బు, మద్యం డంప్ చేసుకుంటున్నట్లుగా తెలిసింది. ఒకో ఓటుకు ఏరియాను బట్టి వెయ్యి నుంచి మూడు వేల రూపాయల వరకు పంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లుగా సమాచారం. ఇందుకు సంబంధించిన ఓటర్ల జాబితాను తయారు చేసుకొని గుట్టుచప్పుడు కాకుండా ఓటర్లకు చేరవేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లుగా ప్రచారం జరుగుతున్నడం గమనార్హం.



## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులకు శ్రీకారం

నేలకొండపల్లి, మహా: మండల కేంద్రంలోని మంగాపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులకు ఘనంగా శ్రీకారం చుట్టారు. గ్రామాభివృద్ధి, గ్రామీణ ప్రజలకు స్థిరమైన ఉపాధి కల్పన లక్ష్యంగా ఈ పనులు ప్రారంభించబడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి తోడ్పడే పనులు వేగవంతంగా, నాణ్యతతో పూర్తిచేసి గ్రామ ప్రజలకు మరింత ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ధీరావత్ రాధా కృష్ణమూర్తి, ఉప సర్పంచ్ నాగరాజు, తేజావత్ కోటేశ్వరరావు, రమణ, భూక్య గోబ్రియా, నాయక్, సీతియా నాయక్, భూక్య సుదర్శన్,తదితరులు పాల్గొన్నారు.

## సారపాక వాసులకు రవీంద్ర భారతిలో అవార్డుల ప్రదానం



బూర్గంపహాడ్ మహా: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని సారపాక వాసులకు హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీసు నేషనల్ వారి ఆధ్వర్యంలో హైదరాబాదు రవీంద్ర భారతి లో 2026 కు గాను రాష్ట్రం మొత్తం లో ఒక 20 మందిని సెలెక్ట్ చేసి అవార్డు ల ప్రధానం చెయడం జరిగింది. భూర్గంపాడు మండలం సారపాక క చెందిన పరశురాం పరివార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ కు సేవా రత్న అవార్డు, దేవులపల్లి సాయి కిరణ్ శర్మ కు జ్యోతిష రత్న అవార్డు, భద్రాచలం కు చెందిన కరకు ప్రసాద్ కు సాహస రత్న అవార్డు లను ప్రకటించి, హైదరాబాద్ రవీంద్ర భారతి లో ఇవ్వడం జరిగింది. వారు మాట్లాడుతూ... 7 సంవత్సరాల నుండి మేము కార్యక్రమాలను చేస్తున్నాము అని, సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మికంగా కార్యక్రమాలు చెయ్యడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని, మేము చేసే సేవలో నిజాయితీ ఉంది కాబట్టే మాకు ఈ గౌరవం దక్కిందని, ఇప్పటి వరకు మమ్మల్ని ఎవరు గుర్తించలేదని, మేము చేసిన సేవలను గుర్తించి మాకు ఈ అవార్డు లను ఇచ్చినటువంటి హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీసు నేషనల్ వారికి, కొంపల్లి సత్యనారాయణ కి ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రలోభాలకు అభ్యర్థుల శ్రీకారం..!



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మహా: మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులంతా గత వారం నుంచి ప్రచారం చేశారు. ఈ ప్రచారం సోమవారంతో భద్రాద్రి జిల్లా కేంద్రంలో విజయవంతంగా ముగిసింది. ఇక ప్రలోభాలకు అభ్యర్థులు శ్రీకారం చుట్టినట్లు ప్రచారం జరుగుతుంది. నామినేషన్ వేసినప్పటినుంచి అభ్యర్థులు ఆయా కాలనీలలో కుల సంఘాలకు, యువకులకు దావతులు ఇస్తూ వచ్చారు. మరికొన్ని చోట్ల నాయకులు వైన్స్ దుకాణాల యజమానులతో మాట్లాడి తమ కాలనీ ఓటర్లు చిట్టీలు ఇస్తే వారికి మద్యం ఇవ్వాలని ఒప్పందాలు చేసుకున్నట్లుగా తెలుస్తోంది. మరొక అడుగు ముందుకు వేసి కాలనీవాసులు చెప్పే ప్రతి పని చేస్తామని వార్డులలో పోటీ చేసే అభ్యర్థులు కాలనీ పెద్దలకు హామీలు ఇచ్చారు. తాము గెలిచిన పెత్తనం అంతా మీదేనని మీరు ఎలా చెబితే అలా నడుచుకుంటానని జోరుగా మంతనాలు సాగించారు. ఎలాగైనా విజయం సాధించాలంటే ఓటర్లను స్వయంగా ఆకట్టుకోవడానికి ప్రలోభపెట్టడమే ఒక్కటే మార్గం అనే భావనలో కొందరు అభ్యర్థులు ఉన్నారు. ఎన్నికలకు ఓటింగ్కు ఒక రోజు మాత్రమే గ్యాప్ ఉండడంతో ఆయా పార్టీల అభ్యర్థులు ఓటర్ల ఇండ్లకు వెళ్లి తమకి ఓటు వేయాలని అభ్యర్థిస్తూ గుట్టుగా బహుమతులు ఇస్తున్నట్లు సమాచారం. కొత్తగా కార్పొరేషన్ ఏర్పడడంతో ఈసారి ఎన్నికల రాజకీయం భద్రాద్రి జిల్లా కేంద్రంలో విచిత్రంగా మారిందని రాజకీయ విశ్లేషకులు చర్చించుకోవడం గమనార్హం. భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ కల్పి మొత్తం 60 డివిజన్లో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్నాయి. ఈనెల 11వ తేదీన జరిగే పోలింగ్ ప్రక్రియకు అధికారుల సైతం ఏర్పాట్లు పూర్తి చేశారు. 13వ తేదీన లెక్కింపు కార్యక్రమం జరగనుంది. గెలుపు ఓటములపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో చర్చ ఊపందుకుంది.



## ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**భద్రాద్రి బ్యూరో, మహా:** ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ హెచ్చరించారు. సోమవారం డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 11వ తేదీన జరగబోయే ఎన్నికలు సజావుగా జరిగేలా పోలీస్ శాఖకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు కొత్తగూడెం పట్టణ పరిధిలోని 33 డివిజన్లలో 34,000 వేల రూపాయల విలువగల 40 లీటర్ల మద్యాన్ని, 2,70,000 వేల రూపాయల విలువ గల 5.5 కేజీల ప్రభుత్వ నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్టర్ను ఉల్లంఘించినందుకు గాను మూడు కేసులు నమోదు చేయడం జరిగిందని,110 కేసుల్లో 258 మంది సమస్యాత్మక వ్యక్తులను బైండోవర్ చేయడం జరిగిందని వివరించారు. 33 డివిజన్లలోని 41 పోలింగ్ స్థానాలలో 110 పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో 65 పోలింగ్ కేంద్రాలు సున్నితమైనవిగా, 45 సాధారణ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా మద్యం నగదు ఇతరత్రా వస్తువులను సరఫరా చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా శాంతిభద్రతలకు విగాథం కలిగించేలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మూడు టౌన్ల పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ ప్రేరేపిత సమ్మెకు దూరంగా ఉండండి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మహా :**



ఈనెల 12వ తేదీన తలపెట్టిన రాజకీయ ప్రేరేపిత ఒకరోజు టోకెన్ సమ్మెను వ్యతిరేకించాలని సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఇనపనూరి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం బి ఎం ఎస్ ప్రధాన కార్యాలయం నందు కేంద్ర ఉపాధ్యక్షురాలు దొడ్డి నిర్మల అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 12న జరపతపెట్టిన దేశ వ్యాప్త టోకెన్ సమ్మె రాజకీయ ప్రేరేపితమేనని దీన్ని అందరూ వ్యతిరేకించాలని అన్నారు. కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఈ సమ్మె నిర్వహిస్తున్నాయని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు కూడా ఇందులో పాల్గొనాలని పిలుపునిచ్చాయి కానీ ఈ విషయం సింగరేణి యాజమాన్యం పరిధిలోని లేని అంశం అని కార్మికులందరూ తెలుసుకొని విధులకు హాజరు కావాలని పిలుపునిచ్చారు.దేశంలో అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు కొత్త కార్మిక కోడ్లుగా రూపుదిద్దిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వాటిలో వేతనాల కోడ్ 2019, సామాజిక భద్రత కోడ్ 2020లను బిఎంఎస్ స్వాగతించిందని పేర్కొన్నారు. ఈ కోడ్ల ద్వారా అన్ని రంగాల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతన హక్కు గిగ్ ప్లాట్‌ఫామ్ కార్మికులకు సామాజిక భద్రత వంటి అనేక ప్రయోజనాలు లభిస్తున్నాయని వివరించారు. కోడ్ 2020లో కొన్ని సవరణలు అవసరమని పేర్కొన్నారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం కార్మిక సంఘాలతో చర్చలు జరుపుతున్నప్పటికీ మరింత లోతుగా చర్చించి వీలైనంత త్వరగా సవరణలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజకీయ ప్రయోజనాల కోణంలో కొన్ని కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునిస్తున్నప్పటికీ బిఎమ్ఎస్ మాత్రం కార్మికుల హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా రాజకీయాలకతీతంగా వ్యవహరిస్తుందని చెప్పారు. అందుకే కార్మికులు బాధ్యతాయుతంగా వ్యవహరిచి ఆ సమ్మెలో పాల్గొనరాదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దొడ్డి నిర్మల, ఎడ్ల రాకేష్, గుర్రం సృజన్, పిట్టల రాజశేఖర్, మంద అజయ్, శేష సాయి, సంతోష్ నాయక్, లావుడియా నవీన్, మాధురి, మానస, అశ్విని, వెంటేష్, కొమ్మ నాగేశ్వరరావు, విజయ్, సురేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** రాష్ట్రాన్ని అధోగతి పాల్జేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఈ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాల్సిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. కాంగ్రెస్ 26 నెలల పాలనలో అభివృద్ధి పూర్తిగా అడుగంటిపోయిందని సంక్షేమ కార్యక్రమాల జాడనే లేదన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 10వ డివిజన్ బూడిదగడ్డలో సోమవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీతో కలిసి రవిచంద్ర ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ తప్పిదాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రజలెదుర్కొంటున్న తక్షణ సమస్యల్ని పరిష్కరించడంలో న్యాయం అందించడంలో కాంగ్రెస్ పాలకులు పూర్తిగా విఫలం చెందారన్నారు. ఆ పార్టీ నాయకులకు ప్రజల వద్దకు వచ్చే, ఓట్లడిగే కనీస హక్కు గానీ నైతికత ఏ మాత్రం కూడా లేదని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. ప్రజల సొమ్మును దోచుకున్న కాంగ్రెస్ నాయకులు ఓట్లు అడిగేందుకు వచ్చినప్పుడు బాకీ కార్డులు ముఖాన కొట్టి ఇచ్చిన హామీల అమలు ఏమైందంటూ గట్టిగా నిలదీయాలని సూచించారు. రాష్ట్రాన్ని సాధించడమే కాక రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా చేసిన పంట పెట్టుబడిగా రైతుబంధు ద్వారా 10వేల రూపాయలు సాగు నీరందించిన తెలంగాణ జాతిపిత కేసీఆర్, బీఆర్ఎస్ లకే మాత్రమే ఓట్లు అడిగే నైతిక హక్కు ఉందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరానికి ధీటుగా కొత్తగూడెం పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన కేసీఆర్ ముఖం చూసి బీఆర్ఎస్ అభ్యర్థుల కారు గుర్తుకు ఓటేసి ఘన విజయం చేకూర్చాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట డివిజన్ అభ్యర్థి వేల్పుల వీరమ్మ, మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్ దామోదర్, నాయకులు కొట్టి వెంకటేశ్వర్లు, బొమ్మిడి రమాకాంత్ యాదవ్, నవతన్ తదితరులు ఉన్నారు

### 25వ డివిజన్లో ప్రచారం...

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర 25వ డివిజన్ రామా టాకీస్ ఏరియాలో సోమవారం మధ్యాహ్నం మండుటెండను సైతం లెక్కచేయకుండా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర వెంట డివిజన్ అభ్యర్థి వేముల ప్రసాద్ బాబు, మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ, నాయకులు బూర్గుల శ్రీనివాసరావు, బొమ్మిడి రమాకాంత్ యాదవ్, నవతన్ తదితర ప్రముఖులతో కలిసి వందలాది కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు,గులాబీ జెండాలు చేబూని, కండువాలు ధరించి ప్రచారం చేశారు.

### 26వ డివిజన్ మధుర బస్తీలో ప్రచారం..

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సోమవారం మండుటెండలో కొత్తగూడెం 26వ డివిజన్ మధుర బస్తీలో పార్టీ అభ్యర్థి ధీకొండ సునీత గుర్తుకు ఓటేసి ఘన విజయం చేకూర్చాల్సిందిగా కోరుతూ విస్తృత ప్రచారం చేశారు. ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ రవిచంద్రకు స్థానిక మహిళలు హారతులు పట్టి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర వెంట మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ, నాయకులు నవతన్, బొమ్మిడి రమాకాంత్ యాదవ్ తదితరులతో కలిసి వందలాది మంది మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

### మాజీమంత్రి వనమాతో కలిసి ప్రచారం...

ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రి వనమాతో కలిసి కొత్తగూడెం 56వ డివిజన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అనేది బలమైన ఆయుధం, సమయం వచ్చినప్పుడు దీనిని సద్వినియోగం చేసుకోవలసిన గురుతర బాధ్యత మనందరిపై ఉందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. ఈ ఆయుధాన్ని ఉపయోగించి కాంగ్రెస్ అరాచక పాలనకు స్వస్తి పలకాల్సిందిగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్ గాజుల రాజం బస్తీలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి రజిత కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతూ ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ కాంగ్రెస్ పాలకులు రాష్ట్రాభివృద్ధి ప్రజా సంక్షేమాన్ని ఏ మాత్రం పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రచార కార్యక్రమంలో మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మిలతో కలిసి బీఆర్ఎస్ నాయకులు బండారి రుక్మేందర్, కాపు కృష్ణ, బొమ్మిడి రమాకాంత్ యాదవ్, నవతన్ తదితరులు పాల్గొన్నారు.






# ఎవరైనా కారుకూతలు కూస్తే బొక్కలోకి పంపడం ఖాయం

## 11వ తేదీ తర్వాత మీ సంగతి తేలుస్తా

**ఖమ్మం, మహా:** "రాజకీయాల ముసుగులో అరాచకాలు చేస్తామన్నా... ఫోన్లలో బెదిరింపులకు దిగినా సహించేది లేదు. 11వ తేదీ ఎన్నికలు ముగియనివ్వండి.. హద్దులు దాటిన ప్రతి ఒక్కరి లెక్క తేలుస్తా. చందాలు, దందాలు చేస్తే కింద పడుద్ది జాగ్రత్త! తింగరి వేషాలు వేస్తే ఊరుకోం.. చట్టప్రకారం మీ అందరినీ బొక్కలో వేయించడం ఖాయం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యర్థులను హెచ్చరించారు.ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద సోమవారం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రచార పర్వంలో ప్రత్యర్థుల తీరుపై మంత్రి నిప్పులు చెరిగారు. "ఎవరైనా కారుకూతలు కూస్తే చట్టరీత్యా ఉక్కుపాదం మోపుతాం. మీ బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడరు. మీ దందాలకు, దౌర్జన్యాలకు ప్రజలు ఈ ఎన్నికలతో ఫుల్ స్టాప్ పెట్టబోతున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలి.. అశాంతి సృష్టించాలని చూస్తే ఉక్కుపాదం మోపుతాం" అని స్పష్టం చేశారు. రంగురంగుల కండువాలు వేసుకుని వస్తున్న నాయకులను మంత్రి సూటిగా నిలదీశారు. "అభివృద్ధి చేయాలంటే ప్రభుత్వ సాయం ఉండాలి. అధికారంలో ఉన్న మేమే పనులు చేయగలం. ఏ అధికారం ఉందని మీరు మేలు చేస్తామంటూ ప్రజల వద్దకు వస్తున్నారు? పదేళ్లు అధికారంలో ఉన్న ఆ 'దొర'లకు పేదలకు ఇల్లు ఇవ్వాలనే జ్ఞానం లేదు" అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్త రేషన్ కార్డులు, హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీల పెంపు వంటి ఎన్నో సంక్షేమ ఫలాలను అందించామని గుర్తుచేశారు. వచ్చే ఏప్రిల్ నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపడతామని మంత్రి ప్రకటించారు. "ప్రభుత్వ భూముల్లో ఇళ్లు వేసుకున్న పేదలకు పట్టాలు ఇచ్చే బాధ్యత నాదే. ఏదులాపురాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా" అని హామీ ఇచ్చారు. మున్నేరు వరద



బాధితులకు అండగా ఉన్నామని, వచ్చే వర్షాకాలం నాటికి రిటైనింగ్ వాల్ పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. సభ అనంతరం వరంగల్ క్రాస్ రోడ్డు నుంచి నాయుడు పేట సర్కిల్ వరకు వేలాది మందితో జరిగిన భారీ ర్యాలీలో మంత్రి పొంగులేటి గారు పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.